# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – పాఠశాల విద్య
## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ
## అభ్యసనాఫలితాలు

**తరగతి : 8** **విషయం : సోషల్**

**విషయావగాహన :–**

* వివిధ పటాల అవసరాన్ని, అభివృద్ధిక్రమాన్ని అవగాహన చేసుకొంటాడు.
* ఉష్ణోగ్రతను ప్రభావితం చేసే అంశాలను వివరించగలుగుతారు.
* రేయింబవళ్ళు, ఋతువులు ఎలా సంభవిస్తాయో విశదీకరిస్తారు.
* ధృవప్రాంత జీవన పరిస్థితులను – తమప్రాంత జీవన పరిస్థితులతో పోల్చి చూసుకుంటారు.
* శీతోష్ణస్థితి ఆవశ్యకత ఏర్పాటు ఎలా ప్రభావితం చేస్తుందో అటవీహక్కుల చారిత్రక క్రమాన్ని అర్థం చేసుకుంటారు.
* ఖనిజాల ఉపయోగాన్ని, అభివృద్ధికి ఖనిజాల అవశ్యకతను... అంతరించిపోయే ఖనిజాల వినియోగంపై అవగాహన – గనుల త్రవ్వకం విధానాన్ని వివరిస్తారు.
* ద్రవ్యం వివిధ రూపాలను – బ్యాంకింగ్ వ్యవస్థ పనితీరును – ఋణాత్మ వస్థను అవగాహన చేసుకొంటారు.
* భారత స్వాతంత్రోద్యమ నేపధ్యంగా వివిధ చారిత్రక సంఘటనలు, పరిణామాలను సంబంధించిన సమాచారాన్ని విశ్లేషిస్తారు. ఆయా కాలాలలో వివిధ వ్యక్తుల, వ్యక్తిత్వాలను, సంఘటలను, ఇతివృత్తాలను వర్గీకరించి – ఉదహరిస్తూ – వివరిస్తారు.
* రాజ్యాంగ రూపకల్పన తీరు – రాజ్యాంగ పీఠికలోని ప్రధాన అంశాలపై అవగాహన కలిగివుంటారు.
* ప్రభుత్వ ప్రధాన అంగాలైన (శాసన, కార్యనిర్వహణ న్యాయ) శాఖల నిర్మాణం, పనితీరు తెలియజేయగలరు. ఎన్నికల తీరును వివరించ గలుగుతారు.

**పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించటం:**

* సాంకేతిక విజ్ఞాన ప్రభావం జీవనోపాధుల పైన వివిధ రంగాల పైన ఏవిధంగా వుందో తన అభిప్రాయాన్ని చెప్పగలుగుతారు.
* ప్రజారోగ్య సదుపాయాల గూర్చి వ్యాఖ్యానిస్తారు.
* బ్రిటీష్, నిజాం పాలనలో భూస్వాముల, కౌలుదారుల స్థితిగతులను, – ఆనాటి పన్నుల విధానాన్ని తన సొంత మాటలలో వ్యాఖ్యానించగలుగుతారు.
* రాజ్యాంగ పీఠికలోని విలువలను తన సొంతమాటలలో వివరిస్తారు.
* సమాజంపై మాధ్యమాల ప్రభావం పై వ్యాఖ్యానించ గలుగుతారు.

**సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టుపనులు :**

* పట్టికలలోని సమాచారాన్ని గ్రాఫ్‌గాను, గ్రాఫ్ లోని సమాచారాన్ని పట్టిక రూపంలోకి మార్చి విశ్లేషించగలుగుతారు.
* వివిధ రకాల అడవులు వాటి వైవిధ్యాలను వివరిస్తూ పట్టిక తయారుచేస్తారు.
* ఉష్ణోగ్రతను మాపనం చేయడం నమోదు చేసి విశ్లేషించగలుగుతారు.
* వార్తపత్రికలో ఉష్ణోగ్రత, ప్రధాని, మంత్రిమండలి సభ వివరాలు సేకరిస్తారు.
* సర్వేచేసి ఆరోగ్య పథకాలపై జాబితా తయారు చేస్తారు.
* పై గ్రాఫ్‌లోని సమాచారాన్ని విశ్లేషించిగలుగుతారు.
* పార్లమెంటు రెండు సభల మధ్య పోలికలు/తేడాను తెలుపుతూ పట్టిక తయారు చేయగలరు.

**సమకాలిన అంశాలపై ప్రతిస్పందన :**

* వార్తపత్రికలు చదివి – ప్రభుత్వ పనితీరును, కార్యక్రమాలను విశ్లేషిస్తారు.
* నూతన సాంకేతికలో వస్తున్న మార్పులు సమాజం పై చూపే ప్రభావాన్ని గమనిస్తాడు.
* హేతు సమాజంలోని సమస్యల పై ప్రతిస్పందిస్తాడు.
* వివత్తుల సమయంలో అనుసరించవలసిన చర్యలను సూచిస్తాడు.

**పటనైపుణ్యాలు :**

* స్కేలు, సూచికలు, చిహ్నాలను రంగులను కంటూర్ లైన్స్‌ని ఆధారం చేసుకొని పటాలను చదవగలుగుతారు.
* వివిధ రకాల పటాలను వాటి మధ్య సంబంధాన్ని విశ్లేషిస్తాడు.
* ప్రపంచపటంలో టండ్రా ప్రాంతాలను, ఆంధ్రప్రదేశ్ పటంలో వివిధ రకాల అడవులనుగుర్తించగలుగుతారు.
* ప్రపంచపటంలో ముఖ్యమైన నగరాలను ప్రాంతాలను గుర్తించగలుగుతారు.

**ప్రశంస – సున్నితత్వం :**

* స్వాతంత్ర్య ఉద్యమ కాలం నాటి ఆదర్శాలను, ఆశయాలను గౌరవిస్తారు.
* సాంఘిక, మత సంస్కరణోద్యమాల నేపథ్యంలో వారి కృషిని నేటి సమాజం పై వాటి ప్రభవాన్నిఅభినందిస్తారు.
* వివిధ కళారీతులను, కళాకారుల స్థితిగతుల పై స్పందిస్తారు.
* జాతీయ నాయకుల కృషిని ప్రశంసిస్తాడు.